ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 10.04.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఒలింపిక్స్ కి అథ్లెట్లను తయారు చేసేందుకు ఒక అకాడమీ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.
2. రానున్న ఆరు నెలల్లో ప్రతి ఇంటికి స్మార్ట్ టీవీ, ఫైబర్ అనుసంధానత కల్పిస్తామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.
3. గత నెలలో వడగండ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులకు త్వరలో పరిహారం అందజేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.
4. రానున్న 3 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

---------------------------------------

**CM**

హైదరాబాద్ సమీపంలోని మంచిరేవుల వద్ద గ్రేహౌండ్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు

ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ.. పోలీస్ సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని పెంచే దిశగా ఇది ముఖ్యమైన చర్య అని అన్నారు. సైనిక్ స్కూళ్లతో సమానంగా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను అభివృద్ధి పరచాలని, ఇందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం ఇస్తుందని, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రైవేట్ సంస్థలు కూడా తమ వంతు సహాయం అందించాలని అన్నారు. మహాత్మా గాంధీ సిద్ధాంతాల స్ఫూర్తితో తమదైన యంగ్ ఇండియా బ్రాండ్ ను అభివృద్ధి చేస్తున్నట్లు రేవంత్ రెడ్డ తెలిపారు. విద్యా, ఉపాధి తమ ప్రభుత్వ విజన్ కు  రెండు మూల స్తంబాలని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతలో సాంకేతిక నైపుణ్యాలు పెంచడమే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ లక్ష్యమని ఆయన చెప్పారు.

**------------- బైట రేవంత్ రెడ్డి -------------**

యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని నెలకొల్పాలని, భవిష్యత్ లో జరిగే ఒలింపిక్స్ కి అథ్లెట్లను తయారు చేసేందుకు ఒక అకాడమీ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేరే వారి సంఖ్య తగ్గుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రీ స్కూల్ వ్యవస్థను ప్రవేశపెడుతూ సంస్కరణలు తీసుకురాన్నట్లు కూడా ఆయన తెలియజేశారు.

**MSL**

**-------------------------**

**SRIDHAR BABU**

ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ చైర్మన్ గా మంత్రి శ్రీధర్ బాబు బాధ్యతలు చేపట్టారు. కొత్త టి ఫైబర్ కార్యాలయాన్ని ప్రారంభించడంతో పాటు టీ ఫైబర్, టీ నెక్స్ట లోగోలను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల్లోనే ప్రతి ఇంటికి స్మార్ట్ టీవీ, ఫైబర్ అనుసంధానత కల్పిస్తామని వెల్లడించారు. టీ నెక్స్ట ద్వారా స్మార్ట్ టెలివిజన్లను ప్రవేశపెడతామని, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి టెరా పేరుతో ఒక చాట్ బాట్ ను ప్రారంభిస్తామని చెప్పారు.

**DESK**

--------------------------

**TUMMALA**

గత నెలలో కురిసిన వడగండ్ల వానకు రాష్ట్రంలో 8 వేల 408 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతులకు ఎవరెవరికి ఎంత మేర నష్టం జరిగిందనే విషయాన్ని వ్యవసాయ శాఖ అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని, త్వరలోనే రైతులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విత్తనోత్పత్తి గురించి మంత్రి ఈ రోజు సమీక్ష నిర్వహించి, నాణ్యమైన విత్తనాల తయారీపై చర్చించారు. వ్యవసాయదారుల భూముల్లోనే విత్తనోత్పత్తిని విజయవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు అల్దాస్ జానయ్య సమావేశంలో పాల్గొన్నారు.

**DESK**

-----------------------------

**COMMITTEE**

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు అధికారులతో సమావేశమై సమాచారం సేకరించింది. మాజీ మంత్రి శాసన సభ్యులు హరీష్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రతినిధి వర్గం కమిటీని కలుసుకుని కంచె గచ్చిబౌలి భూమి అంశంపై పలు పత్రాలు, దృశ్యాలతో కూడిన నివేదికను అందజేసింది. అనంతరం హరీష్ రావు విలేకరులతో మాట్లాడుతూ... న్యాయస్థానాల రూలింగ్, మార్గదర్శకాలు, నిబంధనలను ఉల్లంఘించి చెట్లను విచక్షణ రహితంగా నరికి వేశారని ఆరోపించారు.

**DESK**

-----------------------------

**PONNAM**

గుజరాత్‌లోని సబర్మతి నదిని హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. సబర్మతి మాదిరి మూసి అభివృద్ధికి అవకాశాలను గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో జిహెచ్ఎంసి బృందం కూడా సబర్మతి నదిని సందర్శించి, సబర్మతి తరహాలో మూసీ పునర్ అభివృద్ధిలో మొదటి దశ కింద బాపు ఘాట్ వరకు చేసే అభివృద్ధి అంశాలను అధ్యయనం

చేస్తారని మంత్రి తెలిపారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మహేష్ కుమార్ గౌడ్ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంత్రి ప్రభాకర్ వెంట ఉన్నారు.

**DESK**

-------------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------

**TELANGANA - BJP**

ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి భారతీయ జనతా పార్టీ నేటి నుంచి రాష్ట్రంలో మూడు రోజుల గాంవ్ ఛలో- బస్తీ ఛలో – కార్యక్రమాన్ని చేపట్టింది. పార్టీ వ్యవస్థాపక దినోత్సవాల్లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు బస్తీలు, గ్రామాల్లో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటారు. స్థానికంగా గుడిలోనో, ఆరోగ్య కేంద్రంలోనో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించి కనీసం 10 మంది కేంద్ర పథకాల లబ్దిదారులతో ముచ్చటిస్తారు. పార్టీ బూత్ స్థాయి కమిటీ సమావేశాలు కూడా నిర్వహిస్తారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు నాయకులు స్థానికంగా సమావేశాలు ఏర్పాటు చేస్తారు. వాటి ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై ధర్నాలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తారు.

**MSL**

-----------------------------

**TGDEX**

ఈ సంవత్సరం ద్వితీయార్థంలో తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ టీజీ డెక్స్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వ రంగంలో క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏఐ రైజింగ్ గ్రాండ్ ఛాలెంజ్ ను ప్రారంభించింది. వివిధ ప్రభుత్వ శాఖలు, భాగస్వామ్య సంస్థల హై క్వాలిటీ డేటాబేస్ లను ఒక చోటికి తెచ్చేందుకు యూనిఫైడ్ డెటా ఎక్స్ ఛేంజ్ కు టీజీడెక్స్ కృషి చేస్తుంది. ఈ డేటాబేస్ లకు భద్రత వ్యవస్థీకృతమైన యాక్సెస్ అందిస్తునే డెవలప్ మెంట్, టెస్టింగ్, ఏఐ సొల్యూషన్లను అందించగలుగుతుంది. ప్రభుత్వంలోని వివిధ విభాగాలు, అంకుర పరిశ్రమలు, ఇండస్ట్రీ, విద్యా సంస్థలతో పరస్పర సహకారం ద్వారా రాష్ట్రంలో కృత్రిమ మేధను వినియోగించుకుంటూ ఆవిష్కరణలను శీఘ్రతరం చేస్తుంది. పాలన వ్యవస్థను, పౌరసేవలను మెరుగుపరచడం కోసం కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం దీని లక్ష్యం.

**MSL**

------------------------------

**పంచాయతీ**

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ విడుదల చేసిన పంచాయతీ పురోగతి సూచికలో తెలంగాణలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని బండపల్లి గ్రామ పంచాయతీ 10వ స్థానంలో నిలిచింది. ఈ

సందర్భంగా చందుర్తి ఎంపీడీవో  బండి  ప్రదీప్ కుమార్  మా ఆకాశవాణి ప్రతినిధి రాచర్ల లక్ష్మీనారాయణతో మాట్లాడుతూ...

**---------- బైట్  బండి  ప్రదీప్ కుమార్  ------------**

**(PTC-RS)**

------------------------------

**మంచిర్యాల**

మంచిర్యాల జిల్లాలో యాసంగి వరిధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.  జిల్లాలో మొత్తం 321 కొనుగోలు  కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన ఆకాశవాణి కి తెలిపారు.

**---------- BYTE కలెక్టర్ కుమార్ దీపక్ ---------**

**(PTC-MCRL)**

--------------------------------

**WEATHER**

రానున్న 3 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గాలులు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీయవచ్చునని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్ లో పలు చోట్ల ఈ మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది.

**DESK**

-----------------------------

**ఎండ్**

**ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.**

--------------------------



**CM:** Chief Minister Revanth Reddy inaugurated the Young India Police School at the Greyhounds Campus in Manchirevula near Hyderabad today. Speaking at the inauguration ceremony, the Chief Minister emphasised the significance of the police school, stating that it is a vital step towards enhancing the capacity and professionalism of police personnel. Chief Minister expressed his vision of developing it on par with Sainik Schools. He assured that the government is prepared to allocate the necessary funds for this purpose and called on private companies to contribute as part of their corporate social responsibility. He said that he is working to establish his own brand – "Young India" – inspired by the ideals of Mahatma Gandhi. The Chief Minister reiterated that education and employment are the two pillars of his government's vision. He highlighted the establishment of the Young India Skills University, aimed at equipping unemployed youth with technical skills. He further announced plans to establish a Young India Sports University and Academy to prepare athletes for future Olympics. In addition, Young India Residential Schools will be set up in every constituency, each on a 25-acre campus, to provide quality education. Addressing the issue of declining enrollment in government primary schools, he revealed plans to reform the school system by introducing a preschool structure starting from

Grade 1. Earlier, the Chief Minister toured the school premises, inspecting classrooms and playgrounds, and interacted with the students.(MSL) 20

**PONNAM:** Hyderabad In-charge Minister Ponnam Prabhakar visited the Sabarmati River in Gujarat. While traveling in a boat, he studied the development model of the Sabarmati River to explore how similar initiatives could be implemented for the Musi River in Hyderabad. He held discussions with local officials on various aspects of river development. The minister stated that a GHMC team will soon visit the Sabarmati River to study its development and explore possibilities for replicating the model for Musi River. Pradesh Congress Committee President Mahesh Kumar Goud and Chief Minister's Advisor Vem Narender Reddy accompanied Minister Prabhakar during the visit.(DESK) 9



**TGDEX:** Telangana Government launches AI Rising Grand Challenge to Solve Critical Public Sector Problems Ahead of Telangana Data Exchange (TGDeX) platform launch later this year.TGDeX will serve as a unified data exchange, bringing together high-quality datasets from various government departments and partner organizations. By providing secure and structured access to these datasets as well as multiple other functionalities, the platform will support the development, testing, and scaling of AI solutions in real-world scenarios. It will also act as a catalyst for collaboration across government, startups, industry, and academia, accelerating innovation and adoption of AI in the state. Challenge aims to tap into the transformative potential of artificial intelligence in improving governance, enhancing citizen service delivery, and driving innovation in the public sector.The winner of the Challenge for each use-case will receive a cash prize of ₹15 lakh to implement pilot projects within the state of Telangana.(MSL) 13

**AIRPORT:**GMR - Hyderabad International Airport Limited (GHIAL) has once again achieved a prestigious recognition in the renowned Skytrax survey. It has received the 'Best Airport Staff - 2025' award in the India and South Asia category for the fourth time. The award was presented at the Passenger Terminal Expo 2025 held in Madrid, Spain. GHIAL earned this honor through several innovative measures such as reducing passenger waiting times, offering comfortable lounges, diverse shopping and dining options, and deploying specially trained staff to assist passengers with special needs, said GHIAL CEO Pradeep Panicker.(PTC-RR) 8

**PADDY:** The Civil Supplies Corporation has decided to procure Rabi season paddy from farmers in the state until the end of June. Based on paddy yield estimates, plans have been made to set up 8,209 procurement centers across the state. According to Civil Supplies officials, the centers are being opened in respective regions depending on the harvest timelines. So far, 1,838 procurement centers have already been set up, and procurement has begun in 14 districts across the state. The paddy purchased so far is valued at a minimum support price of ₹220 crore, out of which over ₹46 crore has already been credited into farmers' accounts. (DESK) 9



**REGISTRATION:** The 'slot booking' system is being implemented in sub-registrar offices across the state starting today. Out of the total 144 sub-registrar offices in the state, this system will initially be implemented on a pilot basis in 22 offices. With slot booking, the registration process can be completed in just 15 minutes.(DESK) 5

**TUMMALA:** Agriculture Minister Tummala Nageswara Rao said 8,408 acres of crops in the state had been damaged due to hailstorm last month. The agriculture department assessed the farmer wise damage and submitted a report to the

government. Tummala Nageswara Rao said steps will be taken to pay compensation to the farmers soon. Minister Tummala Nageswara Rao held a review meeting on seed production. The minister held discussions with officials on producing quality seeds. He also instructed the officials on the successful conduct of seed production in farmers' fields. Director of Agriculture B Gopi and Jayashankar Agriculture University VC Aldas Janaiah were present on the occasion.(DESK) 9

**SRIDHAR BABU:** Minister Sridhar Babu has assumed responsibilities as the Chairman of the Fiber Grid Corporation. He inaugurated the new T-Fiber office and unveiled the logos of T-Fiber and T-Next. On this occasion, the minister announced that within six months, every household will be provided with a smart TV and fiber connectivity. He stated that smart televisions will be introduced through T-Next, and a chatbot named TERA has been launched to address customer issues.(DESK) 7

**WEATHER:** The Meteorological Department has forecast hailstorms accompanied by thunder, lightning, and gusty winds across the state for the next three days. Winds are expected to blow at speeds of 30 to 40 kilometers per hour. An 'Yellow Alert' has been issued for the districts of Sangareddy, Vikarabad, Hyderabad, Ranga Reddy, Nalgonda, Suryapet, Mahabubabad, Bhadradri Kothagudem, Mulugu, and Jayashankar Bhupalpally. Meanwhile, several areas in Hyderabad experienced heavy rainfall from afternoon to evening today.(DESK) 7



**SLBC:** Special Officer for the SLBC Tunnel project, Shivshankar Loteti, stated that rescue operations are actively underway at the SLBC tunnel accident site in

Nagarkurnool district.He chaired a review meeting today with senior officials from various rescue teams to assess the ongoing operations. He informed that rescue personnel are working around the clock to locate and extract those potentially trapped within the affected section of the tunnel. As part of efforts to accelerate the process, a conveyor belt is being extended directly to the accident site, significantly speeding up soil excavation and debris removal. Additionally, high-capacity pumps are being used to remove spring water that continues to seep into the tunnel, enabling uninterrupted progress. Special Officer emphasized that relief materials and essential supplies are being made available to all rescue teams, and special care is being taken to ensure proper facilities for field personnel.(DESK) 12

**COMMITTEE:** A central empowered committee from the Ministry of Environment and Forests visited the University of Hyderabad today to inspect 400 acres of land at Kanch Gachibowli in Hyderabad. The committee conducted a field-level inspection of the land and held meetings with the Chief Secretary and police officials to gather relevant information. A delegation led by former minister and BRS MLA Harish Rao met the committee and submitted a report containing documents and visuals related to the Kanch Gachibowli land issue. Speaking to the media afterward, Harish Rao alleged that despite clear court rulings, guidelines, and regulations, trees were indiscriminately cut down, ignoring all norms.(DESK9

**DAMODARA:** State Health Minister Damodar Rajanarasimha stated that paddy procurement through cooperative societies greatly benefits farmers. He, along with Member of Parliament Suresh Shetkar, inaugurated a paddy procurement center operated by the Jogipet Primary Agricultural Cooperative Society in Andole, Sangareddy district. On this occasion, Minister Damodar Rajanarasimha said that the pace of paddy procurement has been accelerated through primary agricultural cooperative societies and women’s groups.(PTC-SR) 7

**PM POSHAN:** Centre has enhanced the material cost by 9.50 percent under the Pradhan Mantri Poshan Shakti Nirman (PM POSHAN) Scheme. The scheme is a centrally sponsored scheme, under which hot cooked meals are served to over eleven crore students studying in Balvatika and classes 1 to 8, in government and government-aided schools. The Union Education Ministry has said that the new rates will be applicable across all the States and UTs with effect from 1st of next month. The Central Government will bear the additional cost of 954 crore crore rupees in 2025-26 due to this enhancement. In addition to the material cost, the Central Government provides about 26 lakh metric tonnes of foodgrains through Food Corporation of India. The government bears 100 per cent cost of foodgrains including subsidy of approximately nine thousand crore rupees per annum and 100 per cent transportation cost of foodgrains from FCI depot to schools. (NSD) 12

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy today announced plans to establish a Young India Sport University and Academy to prepare athletes for future Olympics.
2. IT Minister Sridhar Babu said that every household will be provided with a smart TV and fibre connectivity within six months.
3. Agriculture Minister Tummala Nageshwara said that compensation will be paid to farmers who lost the crops due to hailstorm in last month.
4. The Meteorological Department has forecast hailstorms accompanied by thunder, lightning, and gusty winds across the state for the next three days.

**ORDER**

CM (BITE)– SRIDHAR BABU – TUMMALA – COMMITTEE – PONNAM – TGDEX-

**<u>BREAK</u>**

PANCHAYAT( TELUGU BITE) – MANCHERIAL (TELUGU BITE) - DAMODAR - AIRPORT —- WEATHER – REGISTRATION - SLBC – PM POSHAN - PADDY(URDU) - OTHER ITEMS IF ANY...